## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కొరిటిపాడు(గుంటూరు):** సంగడిగుంట లాం చెస్టర్ రోడ్‌లో నూతనంగా 11 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం గురువారం సరఫరా నిలిపివే యనున్నట్లు టౌన్–1 సబ్ డివిజన్ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ షేక్ ముస్తాక్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట అంతరాయం ఉంటుందని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

### రాష్ట్ర క్యారమ్స్ చాంపియన్ రవీంద్రారెడ్డికి అభినందనలు



**గుంటూరు వెస్ట్(క్రీడలు):** విశాఖలో నిర్వహిం చిన ప్రథమ ఆంధ్ర రాష్ట్ర ర్యాంకింగ్ క్యారమ్స్ టోర్నీ విజేతగా జిల్లాకు చెందిన బి.రవీంద్రా రెడ్డి నిలిచాడని ఆంధ్ర క్యారమ్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ జలీల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 20 ఏళ్ల నుంచి ఈ ఘనత సాధించిన తొలి వ్యక్తిగా నిలిచాడని కొనియాడారు. ఈ సందర్భంగా రవీంద్రా రెడ్డిని తనతోపాటు జిల్లా క్యారమ్స్ చీఫ్ ప్యాట్రన్ యాగంటి దుర్గారావు, అధ్యక్షులు ఎం కేవీ ప్రసాద్, ఉపాధ్యక్షులు పాలమని శ్రీనివా సరావులు అభినందించారని తెలిపారు.

### ప్రజల ప్రాథమిక హక్కుల రక్షణ బాధ్యత కోర్టులదే

**లక్ష్మీపురం:** ప్రజల ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పించటం కోర్టుల విధి అని ఆ మేరకు అవి న్యాయ సమీక్షాధికారాన్ని వినియోగిస్తున్నా యంటే రాజ్యాంగ పరిధికి లోబడి పని చేస్తు న్నట్లు అర్థమని విద్యావేత్త ఈ.చంద్రయ్య అన్నారు. గుంటూరు అరండల్‌పేటలోని అవ గాహన సంస్థ కార్యాలయంలో సంస్థ కార్యదర్శి కొండాశివరామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం చర్చ కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ అధ్యాపకులు సి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ శాసన నిర్మాణ అధికారం చట్ట సభలకు మాత్రమే ఉన్న మాట వాస్తవమని, అయితే ఆ చట్టాలు రాజ్యాంగ బద్ధంగా ఉన్నాయా లేవా అని సమీక్షించే గురుతర బాధ్యత న్యాయ వ్యవస్థ భుజస్కంధాల పై ఉంచిందన్నారు.

### హామీలు అమలు చేయాలి

**లక్ష్మీపురం:** అంగన్‌వాడీలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాల ని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు చిన్న వెంకాయమ్మ, టి.రాధా డిమాండ్ చేశారు. ఈనెల 20వ తేదీ అఖిల భారత కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా గుంటూరు అర్బన్ ప్రాజెక్ట్ డీఈఓ హరికి బుధవారం సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగ న్‌వాడీలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, మినీ సెంటర్స్‌ను మెయిన్ సెంటర్స్‌గా మార్చాలని కోరారు.

### బయోమెడికల్ ఇంజినీర్లకు జీజీహెచ్‌లో శిక్షణ

**గుంటూరు మెడికల్:** సైరిక్స్ హెల్త్‌కేర్ ఆంధ్రప్ర దేశ్ బయోమెడికల్ ఇంజినీరింగ్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బుధవారం గుంటూరు జీజీహెచ్‌లో బయో మెడికల్ ఇంజినీర్‌లు, ఇతర సిబ్బందికి క్యాలిబ్రేషన్ శిక్షణ నిర్వహిం చారు. శిక్షణలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ యశశ్వి రమణ మాట్లాడుతూ శిక్షణ వలన వైద్య పరికరాల నాణ్యత మరియు సేవలు మెరుగు పడతాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని సూచిం చారు. ప్రాజెక్ట్ మేనేజర్ నాగసాయి, జిల్లా ఇన్ చార్జి సాయి చైతన్య పర్యవేక్షించారు. 30 మంది శిక్షణకు హాజరయ్యారు.

### 17న బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర

**గుంటూరు మెడికల్:** ఆపరేషన్ సిందూర్ విజయ వంతాన్ని పురస్కరించుకుని ఈనెల 17వ తేదీన తిరంగా యాత్ర నిర్వహించనున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు బుధవారం తెలిపారు. ఉదయం 7 గంటలకు హిందూ కాలేజీ సెంటర్ నుంచి లాడ్జి సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వరకు యాత్ర సాగుతుందని చెప్పారు. బీజేపీ, జనసేన, టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న కార్యక్రమానికి ప్రజలు హాజరుకావాలని కోరారు.

### విశ్రాంత డీఎస్పీ బొప్పన మృతికి నివాళి

**నగరంపాలెం:** విశ్రాంత డీఎస్పీ బొప్పన విజయ కుమార్(76) అనారోగ్యంతో బుధవారం మంగళ గిరిలో మృతి చెందారు. బృందావన్‌గార్డెన్స్‌లోని విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం కార్యా లయంలో బొప్పన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి అసోసి యేషన్ ఉపాధ్యక్షులు రవిచంద్ర అధ్యక్షత వహిం చారు. అసోసియేషన్ అధ్యక్షుడు, విశ్రాంత డీజీపీ డాక్టర్ ఎం.మాలకొండయ్య, గౌరవ అధ్యక్షుడు, విశ్రాంత ఐజీలు డాక్టర్ సీఆర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి కాళహస్తి సత్యనారాయణ, కోశాధికారి కేవీ నారాయణ, విశ్రాంత ఎస్పీ రంగప్రసాద్, విశ్రాంత డీఎస్పీ బీవీ సుబ్బారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి మునునూరు రవి, సంయుక్త కార్యదర్శి సీహెచ్ చక్రపాణి సంతాపం వ్యక్తం చేశారు.

# తూచేస్తారు... దోచేస్తారు

- తూకంలో తేడాలతో తస్మాత్ జాగ్రత్త
- వినియోగదారుడా మోసపోవద్దు
- నిబంధనలు అతిక్రమిస్తే అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు



నగరంలోని డీ మార్ట్‌లో కాటాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**నెహ్రూనగర్:** 'అంతా మాయా ప్రపంచం అయిపో యింది' మనం మార్కెట్‌కు వెళ్లి కొనుగోలు చేసిన వస్తువు తూకంలో తేడా వస్తే గట్టిగా నిట్టూర్చి చాలా మంది అనే మాట ఇది. కొనుగోలుదారుడిని మో సం చేయడానికి కొందరు వ్యాపారులు రకరకాల పద్ధతులు అవలంబిస్తుంటారు. అందుకే బాగా గమనించి మరీ వస్తువులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. తూకంలో మోసాలను అరి కట్టే వ్యవస్థ లేదా? అంటే ఉంది. అదే తూనికలు కొలతలు శాఖ. వ్యాపార సంస్థలను ప్రారంభించేట ప్పుడు, వ్యాపారం చేసేటప్పుడు ఈ శాఖ నిబంధ నలు తప్పనిసరిగా పాటించాల్సిందే. అసలు వ్యాపార సంస్థను ఏర్పాటు చేసే ముందే అన్ని శాఖ లతో పాటు తూనికలు కొలతల శాఖ నుంచి కూడా కచ్చితమైన అనుమతి పత్రం పొందాలి.

**మోసం జరిగేది ఇలా...**

- ప్లాట్ ఫాం స్కేల్ తూకం, భీమ్‌స్కేల్ తూకం, ఎలక్ట్రానిక్ తూకాలను వినియోగించే వ్యాపార స్తులు టన్నుల వ్యాపారం చేస్తుంటారు. ఇక్కడ రిమోట్ పద్ధతి ద్వారా తూకం చూసే సమయం లోనే కొంతమంది మోసాలకు పాల్పడుతుంటారు. టన్నుకు దాదాపు 15 కిలోల వరకు ఉంటుంది.
- ఇనుము అమ్మకందారుల వద్ద... పత్తి, పొగాకు వంటి సంస్థల్లో లూజ్ వెయిట్ పోర్టబుల్ ప్లాట్‌ఫాం స్కేల్ తూకం ఉంటుంది. ఈ తూకం వెనుక భాగం లో స్కేల్ సమాంతరం చేసేందుకు ఒక స్క్రూను కొద్దిగా లూజ్ చేయడం గాని, టైట్ చేయడం వంటి చేసిన 100 కిలోలకు సుమారు ఐదు కిలోల వరకు తూకం తేడా వస్తుంది.
- భీమ్ స్కేల్, దండ కాటాలలో ఇరువైపుల కట్టే చైన్ కానీ, ప్లాస్టిక్ వైర్ కానీ తూకం రాయి చేసే వైపు కంటే తూకం వైపు సమాంతరంగా ఉండవు, తూకం వేసే వైపు తక్కువగా ఉంటుంది.

**తూకాన్ని స్టాంపింగ్ చేయించాల్సిన పద్ధతి..**

- డీలర్ నుంచి వ్యాపారస్తుడు ఎలక్ట్రానిక్ మిషన్ కొనుగోలు చేసే సమయంలో మొదట స్టాంపింగ్ చేయించి తూకం పరికరాన్ని విక్రయిస్తారు.
- రెండోసారి అనగా రెండో సంవత్సరం ముగిసే 30 రోజుల ముందుగానే వ్యాపారస్తుడు స్వయంగా శాఖకు వచ్చి స్టాంపింగ్ ఫీజు చెల్లించి అర్జీ దాఖలు చేసుకోవాలి. సంబంధిత అధికారులు మిషన్‌ను పూర్తి స్థాయిలో పరిశీలించి స్టాంపింగ్ చేస్తారు.
- ఈ విధంగా ఏటా స్టాంపింగ్ చేయించుకోవాలి. లేక పోతే తూకం మిషన్లు సంబంధిత అధికారులు సీజ్ చేసి జరిమానాలు విధిస్తారు.

**ముఖ్యమైన నిబంధనలు**

- తినేవాటి నుంచి ఇంట్లో ఉపయోగించే వస్తువు వరకు ఆ ప్యాకెట్ పైన లేదా డబ్బాలపైన కచ్చిత మైన నికర తూకం ఉండాలి.
- తయారు తేదీ, గరిష్ఠ ధర, కస్టమర్ కేర్ నంబర్ లతో ప్యాకింగ్ ఉండే నిబంధనలు పాటించాలి.
- వీటిలో ఏ ఒక్కటి లేకపోయినా వ్యాపార సంస్థ లపై చర్యలు తీసుకోవచ్చు.

**తూకంలో తేడాలు వస్తే ఫిర్యాదు చేయండి..**

కొనుగోలు వస్తువు నాణ్యత ప్రమాణాలు కలిగి, తూకం సక్రమంగా ఉండాలి. కొన్న వస్తువులో ఏమైన తేడా ఉందని అనుమానం వస్తే వెంటనే మా శాఖకు ఫిర్యాదు చేయవచ్చు. ఫోన్ నంబర్ 0863–2223202కు ఫిర్యాదు చేయవచ్చు. తూకంలో తప్పిదాలు జరిగినట్లు నిర్ధారణ అయింతే సదరు వ్యాపారస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

– షాలెం రాజు, డెప్యూటీ కంట్రోలర్, తూనికలు కొలతలు శాఖ

## చేతిరాతను అందంగా మలచుకోవాలి



చేతిరాత నైపుణ్య శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో అధికారులు

**సమగ్ర శిక్ష ఏఎస్పీడీ రవీంద్రనాథ్ రెడ్డి**

**గుంటూరు ఎడ్యుకేషన్:** చేతిరాతను అందంగా మల చుకోవడం ద్వారా మానసిక స్థితిలో మార్పులు తీసుకురావచ్చునని సమగ్రశిక్ష ఏఎస్పీడీ కె.రవీంద్రనా థ్‌రెడ్డి పేర్కొన్నారు. క్యాలిగ్రఫీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో స్తంభాల గరువులోని చేబ్రోలు మహాలక్ష్మి- పుల్లయ్య నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయు లకు మూడు రోజులపాటు నిర్వహించిన చేతిరాత నైపుణ్య శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రవీంద్రనాథ్‌రెడ్డి మట్లా డుతూ చేతిరాత అంటే కేవలం మార్కుల కోసమే కాదని అది విద్యార్థి వైఖరిలో మార్పు తేవడంతో పాటు చదువుపై ఏకాగ్రతను పెంచి, ఆత్మవిశ్వాసం పెంచుతుందని చెప్పారు. అందమైన చేతిరాతను కలిగి ఉండటం ద్వారా సమాజంలో మనిషికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని, అన్ని సబ్జెక్టులపై ఆసక్తిని పెంచి మంచి మార్కులు తెచ్చిపెడుతుందని అన్నారు. 2019లో ప్రారంభమైన చేతిరాత ఉద్యమంతో తనకు అనుబంధం ఏర్పడిందని, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉప్పాల రామమోహన రావు మాస్టారు సారథ్యంలో ఐదు వేల మంది ఉపా ధ్యాయులు, 61 వేల మంది విద్యార్థుల చేతిరాతను మార్చడం సామాన్యమైన విషయం కాదన్నారు. క్యాలిగ్రఫీ టీం వ్యవస్థాపకుల్లో ఒకరైన ఉప్పాల రామ మోహన్‌రావు మాట్లాడుతు మండుటెండల్లో 56 మం ది ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని చేతిరాతను అందంగా మార్చుకున్నారని చెప్పారు. కార్యక్రమం లో ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల నుం చి వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, క్యాలిగ్రఫీ టీం సభ్యులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమ్మె



శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల జిల్లా ఉపాధ్యక్షురాలు జి.వనజ

**లక్ష్మీపురం:** వైద్య ఆరోగ్య శాఖ ఎన్‌హెచ్‌ఎంలో ఆరేళ్ల నుంచి సీహెచ్‌ఓలుగా గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్నాం అని, గత రెండు సం వత్సరాల నుంచి మా సమస్యలు పరిష్కారం కాక పోవడంతో జిల్లాల పరిధిలో నిరవధిక సమ్మె చేస్తు న్నట్లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల జిల్లా ఉపాధ్యక్షు రాలు జి.వనజ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా కలెక్టరేట్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమ్మె బుధవారానికి 17వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా పేరుకు పోయి ఉన్న సమస్యల పరిష్కారం కొరకు సమ్మె బాట పట్టడం జరిగిందన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఉద్యోగులైనటువంటి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల ముఖ్యమైన డిమాండ్ అయిన 23శాతం వేతన సవరణ చేయాలని కోరారు. సీఐ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అబ్దుస్, షరీఫ్. రవితేజ. జయంతి, డి.ప్రవళిక, హర్ష పాల్గొన్నారు.

## ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న ముఠా కార్మికులు

**లక్ష్మీపురం:** అఖిల భారత కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 20వ తేదీ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గుంటూరు నగర ముఠా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గుం టూరు స్థానిక లాడ్జి సెంటర్‌లోని బుధవారం టైల్స్ అండ్ శానిటరేషన్, బస్టాండ్ వద్ద సివిల్ సప్లై దిగుమతి ముఠా కార్మికుల జనరల్ బాడీ సమా వేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రూపంలో కార్మిక హక్కు లను హరించటం అన్యాయమని చెప్పారు. సమ్మె సందర్భంగా శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుం చి లాడ్జి సెంటర్ వరకు నిరసన ప్రదర్శన జరుగు తుందని, ఈ ప్రదర్శన కార్యక్రమంలో మన ముఠా వర్కర్స్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశం అనంతర సివిల్ సప్లైస్ గోదాము ఇన్‌చార్జికి వినతిపత్రం అందజేశారు. సమావేశంలో జోజి, సారథి, సివిల్ సప్లైస్ ముఠా మేస్త్రి కోటయ్య, ఇర్మియ, అశోక్ ద్వారకారావు పాల్గొన్నారు.

## వైభవంగా శిఖర గోపుర, కలశ స్థాపన మహోత్సవం



శిఖర గోపుర, కలశ స్థాపన

**నగరంపాలెం:** స్థానిక అరండల్‌పేటలోని హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠపాలిత శ్రీగంగా మీనాక్షి సోమ సుంద రేశ్వర స్వామి దేవాలయం(అరండ ల్‌పేట శివాలయం)లో శరవణభవ సుబ్రహ్మణ్య స్వామి, ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి వార్ల ఆలయ శిఖర, కలశ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వ హించారు. హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధీశ్వ రులు విద్యారణ్య భారతి స్వామి హాజరై ప్రతిష్ఠా మహోత్సవాన్ని చేపట్టారు. మూలమంత్ర హోమాలు, రుద్ర హోమాలు, గర్తన్యాసం, శిఖర న్యాసలు, కళాన్యాసం, పూర్ణాహుతి, యంత్ర, శిఖర ప్రతిష్ఠలు, మంగళహారతి, శాంతి కల్యాణం జరిగాయి. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. హంపి పీఠాధీశ్వరులు విద్యారణ్య భారతి మాట్లాడుతూ ఆలయ ప్రతిష్ఠలు గోపుర శిఖర, కలశ ప్రతిష్ఠలనేవి మానవ జీవితానికి సిగ్నల్స్ వం టివని అన్నారు. వీటి ద్వారా ప్రజానీకానికి జీవన విధానంలో సమతుల్యం ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని చెప్పారు. సనాతన ధర్మం ఆధ్వర్యంలో పురాణకాలం నుంచి ఈ ప్రతిష్ఠ సంకల్పాలు జరుగుతున్నాయని తెలిపారు. మానవ జీవితంలో దేవాలయానికి దేవి దేవతలకు ప్రముఖ స్థానాలను ఈ ప్రకృతి ప్రసాదించిందని అన్నారు. ప్రజలు నిత్యం దైవారాధన, దేవాలయ దర్శనం చేసుకుంటూ తమ సంతానానికి కూడా ఈ నిత్య అలవాటును అవలంబించేలా చేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు ఉన్నత వర్గాలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అయ్యప్ప సేవా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సిరిపు రపు శ్రీధర్‌శర్మ దంపతుల ఆధ్వర్యంలో జరగ్గా, ఆలయ ధర్మకర్త ఏకా ప్రసాద్, అర్చకులు కుందుర్తి సుబ్రహ్మణ్యశర్మ, కుందుర్తి భాస్కర్‌శర్మ, మర్రి పాటి ప్రసాద్‌శర్మ, దారపునేని శివ, భక్తులు పాల్గొన్నారు.

## గుజ్జనగుండ్లలో వాహనాలు తనిఖీ



**లక్ష్మీపురం:** వెస్ట్ సబ్ డివిజన్ పరిధిలో స్పా సెంటర్‌లను వెస్ట్ డీఎస్పీ కె.అరవింద్ బుధవారం తనిఖీ చేశారు. గుజ్జనగుండ్ల, నుం చి కొరిటిపాడు, బృందావన్ గార్డెన్స్, చం ద్రమౌళీనగర్, బ్రాడీపేట, పట్టాభిపురం, స్తం భాలగరువు వంటి ప్రాంతాలలో యువత బైక్ రేసులు అంటూ అతి వేగంగా ప్రయాణిస్తే వాహనాలు సీజ్ చేయడంతో పాటు కేసులు బనాయించి భారీ స్థాయిలో జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. ఆయన వెం ట సీఐ గంగా వెంకటేశ్వర్లు ఉన్నారు.

### చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**లక్ష్మీపురం:** సెయింట్ జోసఫ్ ఆస్పత్రి వద్ద అనారోగ్యంతో ఉండి ప్రభుత్వ సమగ్రా సుపత్రిలో చేరిన వ్యక్తి చికిత్స పొందుతూ మృ తి చెందిన ఘటనపై నగ రంపాలెం పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. వివరాలు.. ఈనెల 10వ తేదీన సెయింట్ జోసఫ్ ఆస్పత్రి వద్ద అనారో గ్యంతో బాధపడుతున్న మహేష్(35) ప్రభుత్వ సమగాస్పత్రిలో చికిత్స నిమిత్తం చేరాడు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న నగరంపాలెం పోలీ సులు మృతుడి వివరాలను చుట్టు పక్కల వారిని విచారించగా ఎలాంటి ఆచూకి లభించ లేదు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 8688831336, 9490399258 నంబర్లకు సమాచారం తెలియజేయాల్సిందిగా కోరారు.

### వడదెబ్బతో వృద్ధుడి మృతి



**లక్ష్మీపురం:** వడదె బ్బతో వృద్ధుడి మృ తిపై జీఆర్పీ పోలీ సులు కేసు నమోదు చేశారు. వివరాలు.. గుంటూరు రైల్వే స్టేషన్‌లో ఎండ తీవ్రతకు సుమారు 75 సంవత్సరాల వృద్ధుడు బాధపడుతున్నాడు. గమనించిన రైల్వే పోలీ సులు ప్రభుత్వ సమగ్రాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలియక పోవడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని మార్చురికి తరలించారు. మృ తుడి వివరాలు తెలిసిన వారు జీఆర్పీ సీఐ అం జిబాబు 9440627546, ఎస్ఐ రెడ్డి 8328018787 లకు సమాచారం తెలియజే యాల్సిందిగా కోరారు.

## ఉర్దూ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి



చలో ఉర్దూ లైబ్రరీ ర్యాలీని ప్రారంభిస్తున్న పాఠశాల హెచ్‌ఎం ఖాసిం

**గుంటూరు ఎడ్యుకేషన్:** వేసవి సెలవుల్లో విద్యా ర్థులు ఉర్దూ భాష నేర్చుకోవడానికి వీలుగా ఉర్దూ అకాడమీ చేపట్టిన 'చలో ఉర్దూ లైబ్రరీ' కార్యక్ర మాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యుడు షేక్ మొహ్మద్ ఖాసిం పేర్కొన్నారు. బుధ వారం చౌత్రా సెంటర్లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల నుంచి చలో ఉర్దూ లైబ్రరీ ర్యాలీ నిర్వహిం చారు. ఈసందర్భంగా ఖాసిం మాట్లాడుతూ విద్యా ర్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవ డానికి వీలుగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఎం తో ప్రయోజనకారి అని, ఉర్దూ భాష నేర్చుకోవడం తో ఉజ్వల భవిష్యత్ ఉందని అన్నారు. యునానీ డాక్టర్ కోర్సు నేర్చుకోవడంలో ఉర్దూ భాష నేర్చుకో వడం తప్పనిసరి అని, ఇటువంటి బహుళ ప్రయోజ నాలు ఉన్న ఉర్దూ భాష నేర్చుకోవాలని సూచిం చారు. ఆసక్తి కల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వేసవి సెలవులను వృథా చేసుకోకుండా తమ పిల్లలను ఉర్దూ అకాడమీ లైబ్రరీలకు పంపించాలని తల్లిదం డ్రులను కోరారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ లైబ్రరీ సిబ్బంది షేక్ అక్బర్ రఫీ, ఫక్రుద్దీన్, అబ్దుల్లా మహిమున్నీసా మల్లికా, నాగూర్ భాషా, జిలానీ పాల్గొన్నారు.

## అంతర్గత డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి



డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

**నెహ్రూనగర్:** నగరపాలక సంస్థ పరిధిలో అంతర్గత డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, చెత్త వేసే వారికి అపరాధ రుసుం విధించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. పాత గుంటూరు, కొత్తపేట, సీతానగర్ తదితర ప్రాం తాల్లో కమిషనర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య విభాగ కార్మికులు తమకు కేటాయించిన ఇళ్ల నుంచి నూరు శాతం చెత్త సేకరణ చేయడం ద్వారా ప్రజలు రోడ్ల మీద, కాలువల్లో వ్యర్థాలు వేయడం తగ్గుతుం దని చెప్పారు. కార్మికులు, కార్యదర్శులు ప్రతి రోజు చెత్త సేకరణకు వెళ్లే సమయంపై ప్రజలకు అవగా హన కల్పించాలన్నారు. నోడల్ అధికారులు ప్రతి రోజు తమకు కేటాయించిన ప్రాంతాల్లో కార్మికుల హాజరు, క్షేత్ర స్థాయిలో పనితీరు, ప్రజల అభిప్రా యాలను పరిశీలించాలని కోరారు. వార్డుల వారీగా బ్లాక్ స్పాట్స్ లేకుండా చర్యలు తీసుకోవడంలో భాగంగా గ్రీన్ మ్యాట్‌లు, చెత్త వేయకూడదని, బ్యానర్లను ఇంజినీరింగ్ అధికారుల సమన్వయం తో ఏర్పాటు చేసినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో వ్యర్థాలు వేస్తున్నారన్నారు. ఆయా ప్రాంతాల్లో గమ నించి, వారికి అపరాధ రుసుం విధించాలని సూచించారు. బీఆర్ స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదే శించారు. పర్యటనలో డీఈఈ నాగభూషణం, ఇం జినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధి కారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

**అన్న క్యాంటీన్ పరిసరాలను..**

అన్న క్యాంటీన్‌లలో ఆహారం కోసం వచ్చే వారి సం ఖ్య రోజు రోజుకి పెరుగుతుందని, అందుకు తగిన విధంగా ఇండెంట్ సిద్ధం చేసుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రం ఉండేలా అక్షయ పాత్ర సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. బుధవారం బస్టాండ్ దగ్గర ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు.

### అర్బన్ పీహెచ్‌సీల్లో తనిఖీలు

**గుంటూరు మెడికల్:** స్థానిక బొంగరాలబీడు అర్బన్ పీహెచ్‌సీ, శారదా కాలనీ అర్బన్ పీహెచ్‌సీలను జీజీ హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ యశస్వి రమణ, జీజీహెచ్ హెచ్‌డీఎస్ సభ్యుడు డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ బుధవారం తనిఖీ చేశారు. అయుష్మాన్ భారత్ కింద కేంద్ర ప్రభుత్వం నిర్మిం చిన అర్బన్ పీహెచ్‌సీలను తనిఖీ చేసి వాటికి కావ లసిన సదుపాయాల కల్పనకు నివేదిక తయారు చేశారు. ఈరెండు అర్బన్ పీహెచ్‌సీల్లో గుంటూరు జీజీహెచ్ నుంచి స్పెషలిస్ట్ వైద్యులను డెప్యూటేష న్‌పై నియమించి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రణాళిక సిద్ధం చేశారు. స్థానిక ప్రజలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సేవలు వినియోగించుకోవాలని డాక్టర్ యశస్వి రమణ సూచించారు. దీర్ఘకాలిక రోగులు బీపీ, షుగర్ వ్యాధులకు అన్ని వైద్య పరీక్షలు ఉచి తంగా చేసి, మందులు ఉచితంగా ఇస్తున్నారని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రిటైర్డ్ డీసీపీ సత్యనారాయణపై ఆర్టికల్ చార్జెస్

**టీడీఆర్ బాండ్ జారీ విషయంలో అక్రమాలు పాల్పడిన వైనం**

**నెహ్రూనగర్:** నగరపాలక సంస్థలో డీసీపీగా(డె ప్యూటీ సిటీ ప్లానర్‌గా) పనిచేస్తూ రిటైర్డ్ అయిన బి.సత్యనారాయణపై ప్రభుత్వం ఆర్టికల్ చార్జెస్ ఫ్రేమ్ చేస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 2022లో కాకానీ రోడ్ నుంచి జాతీయ రహదారి వరకు రోడ్డు విస్తరణ పనులను నగర పాలక సంస్థ చేపట్టింది. ఈ రోడ్డు విస్తరణ పను లలో భాగంగా భవనాలు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం కింద నగదు, ఖాళీ స్థలాలకు టీడీఆ ర్(ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) బాండ్లను జారీ చేశారు. దీనిపై బాధితులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ప్రభుత్వ ఉన్నతాధికారులు అప్పటి డీసీపీ సత్యనారాయణ( రిటైర్డ్) పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జీఓ నంబర్ 445ను బుధవారం ఉత్త ర్వులు జారీ చేసింది.

## అమ్మపై జాలి చూపలేదు..

- జీజీహెచ్‌లో క్యాజువాల్టీ వద్దకు వచ్చినా పట్టించుకోని వైనం
- సోషల్ మీడియాలో విమర్శలు రావడంతో చలనం



**గుంటూరు మెడికల్:** అమ్మపై కనికరం లేదు. అమ్మకు ఎంత కష్టం వచ్చింది. మన జన్మంతా ఉడిగం చేసిన రుణం తీర్చుకో లేం. మనకు జన్మనిచ్చేందుకు ఆమె పడే కష్టం మాటల్లో చెప్పలేం. ఎన్నో కష్టాలు పడి పిల్లలను పెంచింది. కానీ వృద్ధాప్యంలో ఉన్న ఓ తల్లి గుంటూరు జీజీ హెచ్‌లో క్యాజువాల్టీకి వస్తే పట్టించు కునే నాథుడే లేకుండా పోయారు. ఉదయం నుంచి రాత్రి వరకు కదలలేని స్థితిలో పడిఉం ది. ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చిన పలు వురు రోగుల బంధువులు సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని వైరల్ చేయడంతో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యశస్వి రమణ స్పందిం చారు. వృద్ధురా లిని క్యాజువా ల్టీలో చేర్చి చికిత్స అందించాలని సిబ్బందిని ఆదేశిం చారు. అయిన ప్పటికీ రాత్రి 11 గం టల వరకు అదే స్థితి కొన సాగింది. మంగళవారం ఈ తంతు ఆస్పత్రిలో జరిగింది. ఎట్ట కేలకు బుధ వారం ఉదయం వృద్ధురాలిని క్యాజువాల్టీలో చేర్పించి చికిత్స అందిస్తు న్నారు.

## ముగిసిన ప్రవచన కార్యక్రమం



**నగరంపాలెం:** స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీవేం కటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావే దికగా రెండు రోజులుగా జగత్ గురువు శ్రీశంక రాచార్యులు రచించిన మాతృదేవోభవ అనే అం శంపై నిర్వహిస్తున్న ప్రవచన కార్యక్రమం బుధ వారం ముగిశాయి. ఆలయ పాలకమండలి ఉపా ధ్యక్షులు లంకా విజయ బాబు, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహ కార్యదర్శి పూటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. సుందర సత్సంగ్ సభ్యులు, శ్రీసుందర చైత న్యానందస్వామి శిష్యులు కేవీ కోటేశ్వరరావు మాట్లాడుతూ జీవితంలో తల్లికి మిం చింది ఏమిలేదన్నారు. పుడమి తల్లి కంటే పుట్టుకనిచ్చిన తల్లే గొప్పది అన్నారు. వర్షించే నింగి కన్నా వాత్సల్యాన్ని కురిపించే తండ్రి గొప్పవాడని పేర్కొన్నారు. తల్లి దండ్రుల సేవలో మాధవ సేవ ఉందని, వారిని ఉన్నతులుగా భావించి భక్తి శ్రద్ధ లతో సేవించాలన్నారు. కార్యక్రమంలో సుందర సత్సంగ్ సభ్యులు మన్నవ రవిప్ర సాద్, పి.శివారెడ్డి, చెన్నకేశవరావు, ఏకాంబరేశ్వరరావు పాల్గొన్నారు.